## పుట్టుకతోనే అంగవైకల్యం



**ముద్దనూరు, అక్టోబర్ 08. ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అంగవైకల్యంతో ఇబ్బందులు పడుతున్న వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చే వికలాంగ పింఛన్ తో కొంతమేర ఉపశమనం లభిస్తుందని ఒక మంచి ఆలోచనతో అప్పటి ప్రజా నాయకులు నందమూరి తారకరామారావు పింఛన్ పథకాన్ని అమలుపరిచారు. మండల పరిధిలోని కొర్రపాడు గ్రామానికి చెందిన ఓబులేష్, సుబ్బమ్మల కుమారుడు అంజన్ కుమార్ పుట్టుకతోనే వికలత్వంతో జన్మించారు. తల్లిదండ్రులు చాకలి వృత్తి తో జీవనం సాగిస్తూ తమ బిడ్డను పెంచారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న వికలాంగ పింఛన్ పొందడానికి ఎన్నిసార్లు దరఖాస్తు నమోదు చేసిన వివిధ కారణాలతో తమ కుమారునికి పింఛన్ అందలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యాధికారులు వికలత్వ అర్హత పత్రం ఇచ్చిన తమ కుమారుని చేతి వేళ్ళు నమోదు కాకపోవడంతో వికలత్వ పింఛన్ అందలేదని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వికలాంగ పింఛన్ అమలు చేయాలని కోరారు.


ప్రభాతవార్త
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 09 అక్టోబర్ 2025


## రాజంపేట కాణిపాకం ఆలయ డైరెక్టర్గా సంధ్యారాణి



**రాజంపేట,అక్టోబర్ 8 ప్రభాతవార్త**
ష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ పాలకమండలి డైరెక్టర్గా రాజంపేట మండలం చెర్లోపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దేవరకొంభానుమూర్తి శర్మ సతీమణి సంధ్యారాణి ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి మొదటిసారి పాదయాత్రను భానుమతి శర్మ ఆధ్వర్యంలో చెలోపల్లె పరిసర గ్రామాల నుంచి వేలాది మందిని తీసుకు వెళ్లేవారు. ఆయన అడుగుజాడల్లోనే ఆమె కూడా వెళ్ళేది.ఈ సందర్భంగా దేవరకొండ భానుమూర్తి శర్మ సంధ్యారాణిగార్లు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకిత భావంతో దేవస్థానం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు ,ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మెహన్ రాజులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పెండింగ్ భూ సమస్యల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి





**కడప, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
జిల్లాలో దీర్ఘకాలికంగా రెవెన్యూ డివిజన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్ లోని సభాభవన్లో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితి సింగ్తో కలసి ప్రజాపిర్యాదులను పునః పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. ప్రభుత్వం అందించే సేవలో రెవెన్యూ సేవలు ప్రధానమైనవి. ఇందులో భాగంగా దీర్ఘకాలికంగా పరిష్కారం కాని భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఇందుకు ఆర్డిఓ లు వారి పరిధి లో గల మండలాల వా గా అధికారులు, రికార్డులతో సహా హాజరు అయ్యారు. ప్రజా ఫిర్యాదులలో రెవెన్యూ, భూ సమస్యలు,కోర్టు వ్యవహారాలు,కుటుంబ భాగ పరిష్కారాలు తదితర అంశాలకు సంబంధించిన అందిన అర్జీలపై ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందించారు. వీటి తో పాటు ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వారికి ఈ జిల్లా కు సంబంధించి అందిన పిర్యాదులను మరియు రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు ఫిర్యాదు చేసిన వారి పిర్యాదుల పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి గ్రామస్థాయి రికార్డులు తో సరిచూసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారు. ప్రజా ఫిర్యాదుల పెండెన్సీ నమోదు శాతం "0" స్థాయి లోకి వచ్చేలా ఫిర్యాదులన్నింటినీ పునఃపరిశీలించి అర్జీ దారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తున్నారు. దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం పరిధి లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ కుటుంబ తగాదాల నేపథ్యంలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అర్జీదారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి వెంట వచ్చిన కుటుంబ సభ్యులకు ఎలాంటి కొరత లేకుండా సీటింగ్,భోజన సదుపాయాలను కల్పించడం జరిగింది. కడప జిల్లాలో ప్రజా పిర్యాదుల పరిష్కారం నకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చేస్తున్న కృషికి అర్జీదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప,జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సర్వే ల్యాండ్స్ ఏడీ మురళీ కృష్ణ,అన్ని మండలాల తహశీల్దార్లు, ఆర్ఐలు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

### సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో
## పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రతిరోజు ఒక ఉపాధ్యాయుడు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి, అక్టోబర్ 08: ప్రభాతవార్త**
సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి రోజు ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, తదితర శాఖల అధికారులు, వివిధ మండలాల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులతో అన్నమయ్య జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల మరియు సంక్షేమ పాఠశాలల పనితీరు మరియు వసతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏ చిన్న నిర్లక్ష్యం జరిగిన తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల భద్రత అధికారుల బాధ్యత అని సూచించారు. హాస్టళ్లు మరియు పాఠశాలల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో వంటశాలల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కేవలం ఆర్వో నీటిని మాత్రమే వాడాలని ఆదేశించారు. వంటశాలలలో ఉపయోగించే నీరు పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థినీ విద్యార్థులు తాగే నీరు పరిశుభ్రంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో కలుషితం కాకూడదని ఆదేశించారు. ఓవర్ హెడ్ ట్యాంకులను వారానికి ఒకసారి పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. వంటశాలలు, పిల్లలు తినే ప్రాంతాలను ప్రతిరోజు పరిశుభ్రం చేయడంతో పాటు వారానికి ఒకసారి పూర్తిస్థాయిలో సానిటరీ చేయాలని ఆదేశించారు. ఓవర్హెడ్ ట్యాంక్ వంటి వాటి పైప్ లైన్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, డ్యామేజ్ అయితే వెంటనే మార్చాలన్నారు. విద్యార్థినీ విద్యార్థుల మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని గమనిస్తూ ఉండాలని ఎటువంటి చిన్న మార్పులు గమనించిన వెంటనే మెడికల్ చెకప్ చేయించి, అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. హాస్టల్ మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించి, వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకంలో భోజనం నాణ్యతగా ఉండాలని, ప్రతి రోజు కనీసం ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యాయురాలు పిల్లలతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. మెను ప్రకారం భోజనం ఉండాలని ఎటువంటి మార్పులు లేకుండా చూడాలన్నారు. వచ్చే వారం రోజులపాటు అధికారులందరూ హాస్టళ్ల మరియు పాఠశాలలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇచ్చిన ఆదేశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, విద్య శాఖల జిల్లా అధికారులు వివిధ మండలాల ఎంఈఓలు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ మిల్లర్ మీద పడి రైతు మృతి



**సంబేపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**
మండలంలోని శెట్టిపల్లి గ్రామం అడివికమ్మపల్లి కి చెందిన నల్ల పోతుల జనార్ధన (45) ట్రాక్టర్ మిల్లర్ రైతుమీద పడి మృతి చెందాడు. బుధవారం ఉదయం తన ట్రాక్టర్తో పొలంలో దున్నుతుండగా మిల్లర్ రిపేరు రావడంతో మిల్లను రిపైర్ చేస్తుండగా ట్రాక్టర్ ముందుకు సాగి, మిల్లర్ కింద రైతుజనార్ధన్ పడడంతో తీవ్ర గాయాలపాలై చనిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే రాయచోటి ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు ఈ ఘటన పై సంబేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడి, కేసు నమోదు

**రాజంపేట,అక్టోబర్ 8 ప్రభాతవార్త**
అన్నమయ్య జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం పట్టుబడిన నేపథ్యంలో అనధికారిక మద్యం విక్రయాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. మద్యం అక్రమ విక్రయాలపై కొరడా ఝులిపించాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈ మేరకు అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అదేశాలతో రాజంపేట ఏ ఎస్ పి మనోజ్ రాంనాథ్ హెగ్డే పర్యవేక్షణలో బుధవారం రాజంపేట పాత బస్టాండ్ లో దాడి చేశారు.రాజంపేట అర్బన్ ఇన్స్పెక్టర్ నాగార్జున , సబ్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేష్ , ఎఎస్ఐ వర్మ, హెడ్ కానిస్టేబుల్ హరి సిబ్బందితో కలిసి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా రాజంపేట టౌన్ లోని బ్రహ్మంగారి గుడికి ఎదురుగా ఉండే కొత్త మిషన్ సందులో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న సింగమాల గంగాధర్ ను అరెస్ట్ చేసి 33 మద్యం సీసాలు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. రాజంపేట టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్ట్ షాప్ నిర్వహించినా, వారికి సహకరించిన వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## అధ్యాపక స్థాయిలోనే పరిశోధనకు పునాది పడాలి

**రాజంపేట,అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మురళీమోహన్కు జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

రీసర్చ్ పునాది ఫ్యాకల్టీ స్థాయిలో ఏర్పడాలని, అదే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి దారితీస్తుందని భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖలో ఇంటర్డిసిప్లినరీ సైబర్ఫిజికల్ సిస్టమ్స్ మిషన్ డైరెక్టర్గా పనిచేసిన విశ్రాంత సైంటిస్ట్ కె. ఆర్.మురళీ మోహన్ అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులే రీసెర్చ్కి బలం కావాలనీ, వారు చేసే పరిశోధన ఉత్పత్తుల రూపంలోకి మారాలని, ఆ ఉత్పత్తులు ప్రోటోటైప్ రూపంలో అభివృద్ధి చెందితే అవి స్టార్టప్లుగా మారతాయనీ పేర్కొన్నారు. ఈ స్టార్టప్లు కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయని వివరించారు. బుధవారం అన్నమాచార్య యూనివర్సిటీలో ఎంపవరింగ్ అకాడెమిక్ రీసెర్చ్, ఎమర్జింగ్ డొమైన్స్ అండ్ ఫండింగ్ ఆపర్చ్యునిటీస్ అంశంప ఆయన గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసెర్చ్ నుండి స్టార్టప్ వరకు మొత్తం ప్రక్రియ సుమారు మూడు సంవత్సరాలు పట్టవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా, శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖలో, డీఆర్డీఓ, డీఓఎస్, ఎంఈఐఎఫ్, ఎంఈఐటీవై వంటి సంస్థలు పరిశోధన, స్టార్టప్ అభివృద్ధికి విస్తృతమైన ఫండింగ్ అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.అన్నమాచార్య యూనివర్సిటీలో అకాడెమిక్ రీసెర్చ్కి బలాన్ని చేకూర్చే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఆయన పరిశోధన రంగాలు బిగ్ డేటా, క్వాంటం టెక్నాలజీ, రిమోట్ సెన్సింగ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ గురించి వివరించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం సూత్రప్రాయంగా నేర్చుకోవడమే కాకుండా సామాజిక సమస్యలను ఆధారంగా తీసుకుని ప్రాజెక్ట్ వర్క్ చేయడం ద్వారా ప్రాక్టికల్ పరిష్కారాలు కనుగొనాలన్నారు. రీసెర్చ్లో విజయవంతం కావాలంటే సరైన వ్యూహం (స్ట్రాటజీ) అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమానికి చాన్సలర్ డాక్టర్ సి. గంగిరెడ్డి , వైస్ చాన్సలర్ డాక్టర్ ఈ. సాయి బాబా రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి. నారాయణ , అలాగే అన్ని విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు హాజరయ్యారు.

## సిద్దవటం సింగిల్ విండో డైరెక్టర్గా లింగాల సాంబశివ రెడ్డి



**సిద్దవటం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**
సిద్దవటం సింగిల్ విండో డైరెక్టర్గా లింగాల సాంబశివ రెడ్డి నియమించినందుకు రాజంపేట ఇంచార్జి జగన్ మోహన్ రాజు టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి, ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య బీసీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్ యాదవ్, యువ నాయకుడు రాజా నాయుడు, బాకరాపేట చెంచయ్య నాయుడు, శ్రీనివాసులు, దుంపల ఓబుల్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, బండి ఓబులేసు, సింగం సుబ్బారాయుడు,నాగ భూషణం నాయుడు, రామకృష్ణ రెడ్డి, వంతాటిపల్లి సుబ్బారెడ్డి, గంగానంద రెడ్డి, వెంకట సుబ్బా రెడ్డి తదితరులు నాయకులు పాల్గొన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీ పదవులు అందజేయడం ద్వారా టీడీపీ పార్టీ నిబద్ధతను మరోసారి రుజువు చేసిందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సాంబశివ రెడ్డి కి హాజరైన నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన భవిష్యత్తు కార్యకలాపాలకు మద్దతు తెలుపుతూ అభినందనలు తెలిపారు.

## అటవీ వనరుల సంరక్షణ మనందరి బాధ్యత.

**చిట్వేలి, అక్టోబర్ 8,ప్రభాతవార్త:**



ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన అటవీ వనరుల సంరక్షణ మన అందరి బాధ్యత అని చిట్వేలి రేంజ్ అధికారి పి ధీరజ్ అన్నారు. బుధవారం జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్ఎం దుర్గరాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ధీరజ్ మాట్లాడుతూ మనిషి మనుగడకు ఆధార భూతమైన ప్రాణవాయువును, వర్షాలను, అనేక జీవరాశుల ఆవాసానికి కారణమైన అడవుల సంరక్షణను తమతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఎస్ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ అంతరించిపోతున్న జీవరాశులను, అమూల్యమైన అటవీ సంపదను భావితరాల కోసం భద్రపరచాలని, ఈ లక్ష్యంలో మీరంతా సహకారం అందించాలని కోరారు. హెచ్ఎం దుర్గరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచే మొక్కలను పెంచడం, సంరక్షించడం విధిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా కాళికామాత గ్రామోత్సవం



**దువ్వూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**
పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న కాళికామాత గ్రామోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి భక్తాదులు వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా కాళికామాత అమ్మవారిని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుండి మెయిన్ రోడ్డు ద్వారా బ్రహ్మంగారి గుడి వరకు ఊరేగించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఊరేగింపులో కోలాటం, భజన తదితర సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ప్రసన్న కాళికామాత ఆలయం నందు దసరా ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం పౌర్ణమి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యనిర్వాహకులు తిరుమల రావు తెలిపారు. అలాగే ఆలయం నందు వివిధ రకాల పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

### మద్యం పాలసీ విషయంలో
# కూటమి, వైసిపి దొందు దొందే



**వేంపల్లి: అక్టోబర్ 08 (ప్రభాత వార్త):**
రాష్ట్రంలో మద్యం పాలసీ విషయంలో అటు టిడిపి కూటమి, ఇటు వైకాపా దొందూ దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. రెండు ప్రభుత్వాలు కూడా రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ చేశాయి.మండలానికి నాలుగు మద్యం షాపులు ,40 బెల్ట్ షాపులు అన్న విధంగా మద్యం పాలసీ తయారైంది .మంచినీరు దొరకడం లేదు గానీ మద్యం ఎక్కడబడితే అక్కడ దొరుకుతా ఉంది. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ విచ్చలవిడిగా కొనసాగుతోంది. దానికి సరికొత్త ఉదాహరణ ఇటీవల అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజవర్గం, ములకలచెరువులో ఎక్సైజ్ అధికారులు నకిలీ మద్యం తయారీ కేంద్రంపై దాడి చేసి ఒక్క కోటి 75 లక్షల రూపాయల విలువ చేసే నకిలీ మద్యాన్ని , పరికరాలను స్వాధీనం చేసుకుని పదిమందిని అరెస్ట్ చేయడం జరిగింది. మద్యం వలన రాష్ట్రంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. నెల్లూరు జిల్లా, విడవలూరు మండలం ,ముదిపర్తి లో మద్యం మత్తులో తండ్రి రవికుమార్ కొడుకు ప్రేమ్ చంద్ ను రోకలిబండతో మోది చంపాడు.బాపట్ల మండలం పూల గ్రామంలో కొడుకు జాలయ్య తల్లి రమణమ్మను ఇనుపకడ్డీతో మోది చంపాడు.మదనపల్లిలో ఏడవ తరగతి ,పదవ తరగతి చదువుతున్న బిడ్డల మీద తల్లి వాణి మద్యానికి బానిసై రోజూ సంగటి కర్రతో బాదుతూ ఉందని బిడ్డలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఇవన్నీ కొన్ని ఉదాహరణలు మాత్రమే.కాబట్టి ఇప్పటికైనా టిడిపి కూటమి ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల మీద, ప్రజల క్షేమం మీద చిత్తశుద్ధి ఉంటే బెల్ట్ షాపులను అరికట్టాలని, నకిలీ మద్యం తయారీని అరికట్టాలని, వీలైతే సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## జిల్లా జట్లకు సుండుపల్లె విద్యార్థులు ఎంపిక

**సుండుపల్లె,అక్టోబర్ 08,ప్రభాతవార్త:**
బాల్, బేస్ బాల్ ఉమ్మడి కడప జిల్లా టీం లకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంటర్మీడియట్ విద్యనభ్యశిస్తున్న ఐదు మంది విద్యార్థులు ఎంపికయినట్లు ఆపాఠశాల పి డి రాధారాణి తెలిపారు. బుధవారం కడప జిల్లాలోని పోరుమామిళ్ల లో ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న క్రీడలు, రాష్ట్ర జట్టు ఎంపికల కోసం సాఫ్ట్ బాల్, బేస్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సాఫ్ట్ బాల్ అండర్ 19 బాలికల విభాగంలో బేబి, బాలుర విభాగంలో ఆంజనేయులు, వెంకటేశ్వర్లు తమ ప్రతిభను చాటి సెలక్టర్ల దృష్టి లో పడ్డారు. బేస్ బాల్ బాలికల విభాగంలో శ్రీలత, బేబి లు, బాలుర విభాగంలో భరత్ సత్తా చాటారు. దీంతో వీరికి సెలెక్టర్లు జిల్లా జట్ల లో స్థానం కల్పించారు. వెంకటేశ్వర్లు ను బేస్ బాల్ జట్టులో స్టాండ్ బై గా తీసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటి ఉమ్మడి కడప జిల్లాకు గుర్తింపు తీసుకు రావాలని సెలెక్టర్లు విద్యార్థులకు సూచించినట్లు పి డి రాధా రాణి తెలిపారు.




## మమ అనిపించిన మండల సర్వసభ్య సమావేశం.

**చిట్వేలి, అక్టోబర్ 8,ప్రభాతవార్త:**
ప్రజల సమస్యలను చర్చించే పరిష్కార వేదిక మండల సర్వసభ్య సమావేశం మమ తీరుగా సాగిందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. సమస్యలను ప్రశ్నించవలసిన ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు సమావేశానికి దూరంగా ఉండడం, హాజరైన పాలకపక్ష ప్రజాప్రతినిధులు ప్రశ్న మాదే, సమాధానం మాదే అన్న తీరులో వ్యవహరించడం, మండల సమస్యలను చర్చించలేదని, మమ అనిపించారని విమర్శలు వినబడుతున్నాయి. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సమావేశమయ్యారు.ప్రజల సమస్యలను తీర్చడంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదంటూ, మూడు నెలల వ్యవధిలో అన్ని శాఖలలో ప్రజల సమస్యలకు అధికారులు సత్వర పరిష్కారం ఇవ్వాలని ఆదేశించారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా కూటమి ప్రభుత్వంలో ప్రతి అర్హుడికి సంక్షేమ పథకం అందుతూ ఉందని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రగతిని సాధించాలని తెలిపారు. అజెండా ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని అంశాలను చదివి వినిపించారు. మండల పరిషత్ నిధులు పెద్ద మొత్తంలో పక్కదారి పట్టాయన్న వార్తల్లో ఎలాంటి వాస్తవాలు లేవని, నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని ఎల్వి మోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో స్పందన, టిడిపి యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి,అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## డ్రైవర్ పై దాడితో అద్దె బస్సు డ్రైవర్ల నిరసన

**దువ్వూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**
మంగళవారం దువ్వూరు మండలంలోని గుడిపాడు గ్రామం వద్ద ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ పై దాడి చేయడంతో బుధవారం అద్దె బస్సుల డ్రైవర్లు తమ నిరసనను చేపట్టారు. దువ్వూరు మండలంలో ఎక్కువగా మైదుకూరు, ఆళ్లగడ్డ డిపోలకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులు తిరుగుతున్నాయి. డ్రైవర్ పై దాడి చేశారని అద్దె బస్సు డ్రైవర్లు బుధవారం పూర్తిగా నిరసన కార్యక్రమం చేపట్టడంతో అద్దె బస్సులు అటు ఆళ్లగడ్డ లోను, మైదుకూరులోనూ నిలిచిపోయాయి. దీంతో దువ్వూరులో ప్రయాణికులు బస్సులు లేక ఇబ్బందులు పడ్డారు. ఆరోకర ఎక్స్ ప్రెస్ సర్వీసులతో జాగా లేక గంటలకొద్దీ వేచి ఉన్నారు. ఆ బస్సులో కూడా కొన్ని బైపాస్ మీదుగా వెళ్లడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. బుధవారం రాత్రి వరకు బస్సు డ్రైవర్ లు నిరసన తెలపడంతో సమస్య అలాగే ఉంది.

## గుడిపాడులో ఘర్షణ - ఇరు వర్గాలకు గాయాలు

**దువ్వూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో బుధవారం స్థలం విషయంపై ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఇరు వర్గాలకు చెందిన వ్యక్తులకు గాయాలు అయ్యాయి. గత కొన్ని సంవత్సరాలుగా గుడిపాడు గ్రామంలోని రామ కృష్ణయ్య, నారాయణకు స్థలం విషయంపై గొడవలు ఉన్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని బుధవారం ఇద్దరు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఒక వర్గంలో 5మందికి, ఒక వర్గంలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఇరు వర్గాలకు చెందిన రామకృష్ణయ్య నారాయణ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వినోద్ కుమార్ తెలిపారు.

## మహిళా క్రికెట్ ప్రపంచకప్‌కి స్కోరర్‌గా రామకృష్ణ

**పీలేరు అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ పోటీల్లో విశాఖపట్నం లో 5 ఐదు మ్యాచ్ లు జరగను న్నాయి. అందులో వాల్మీకిపురం కి చెందిన బి. రామ కృష్ణ 3 మ్యాచస్ కి స్కోరర్ గా ఎంపికయ్యడు. ఇతను వాల్మీపురం నుండి క్రికెట్ ఆడుతూ తరువాత స్కోరర్ చిత్తూరు జిల్లా మరియు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పరీక్ష లో సెలెక్ట్ అయి గత 10 సవంత్సరాలు గా స్కోరర్ ఉన్నారు. ఇప్పుడు. ఐసీసీ మహిళా క్రికెట్ ప్రపంచ కప్ 9 వ తేది ఇండియా vs సౌతాఫ్రికా, 12 న ఇండియా vs ఆస్ట్రేలియా మరియు 13 న సౌతాఫ్రికా vs బాంగ్లాదేశ్ matches కి స్కోరర్ గా ఎంపికయ్యారు. ఈ అవకాశం రావడానికి మన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బి. విజయకుమార్ (క్రికెట్ విజయ్ )కి, ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస మూర్తి, సెక్రటరీ లీ. సతీష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ వాల్మీకి పరం చెందిన బి. శ్రీధర్ కుమార్ మరియు cdca సభ్యులు కి ధన్యవాదములు తెలియచేసారు. ఈ అవకాశం వచ్చినందుకు cdca హెడ్ కోచ్ బి. సునీల్ కుమార్, vcc మరియు gvscs సభ్యులు, సీనియర్ క్రీడాకారులు భరత్,విష్ణు చైతన్య, కిషోర్, షాహెద్, జావీద్ లాల, రెడ్డి, RM ముజీర్, ఉదయ్ కుమార్,జాకీర్, వెంకటేష్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేసారు.

## వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి పథకం ద్వారా విద్యార్థులకు పదివేలు చేయూత

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 08 ప్రభాతవార్త :**





బద్వేల్ పట్టణంలోని వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమలశెట్టి సిద్దయ్య, సెక్రటరీ బచ్చు వెంకట సందీప్ కుమార్, ట్రెజరర్ బైసాని సుమంత్ వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, సెక్రటరీ తులసి వసుంధర, ట్రెజరర్ ఉరిమి పద్మాల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు సరస్వతి పథకం ద్వారా బద్వేల్ పట్టణంలోని శ్రీకాకుళం కులదీప్,చెవుల దీక్షిత అనే ఇరువురికి ఒక్కొక్కరికి 5,000 రూపాయలు చొప్పున ఇరువురికి 10,000 రూపాయలు చెక్కులను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సన్నిధిలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,సి సుబ్బారావు, అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి కె,వి సుభాష్ ఐఏసి ఆఫీసర్, బాలాజీ గ్రూప్ యం,డి కె,వి సుబ్బారావు చేతుల మీదుగా ఇరువురికి పదివేలు చెక్కులను అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలోని వాసవి క్లబ్ అధ్యక్షులుగా అనుమలిశెట్టి సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా చింతకుంట ధనలక్ష్మిలు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటికి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ బద్వేల్ ప్రాంతంలో పేద మధ్య తరగతిగా ఉన్నటువంటి వైశ్యులకు అనేక రకాలుగా పలువురు దాతల సహాయ సహకారాలతో చేయూతనివ్వడం సంతోష్కర్మన్నారు,అలాగే సరస్వతి పథకం ద్వారా ఇరువురికి 5,000 రూపాయలు చొప్పున వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు వారికి 10,వేలు చెక్కులను అందజేయడం జరిగిందన్నారు, విద్యార్థులు కూడా కష్టపడి చదివి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అప్పుడు వాసవి వనిత క్లబ్ సభ్యులు అన్దించిన సేవలను కూడా గుర్తించుకొని మీరు కూడా పదిమందికి ఇటువంటి సేవా కార్యక్రమాల్లో చేసే విధంగా గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలు మరెన్నో కూడా చేపట్టాలని వారిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో చాటకొండు సుబ్బారావ, ఆర్యవైశ్య మహిళా మండలి సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మి, వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి..



పెళ్లిళ్లు.. శుభకార్యాలు వంటి సందర్భాలలో చీరకట్టుతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మన భారతీయ మహిళలకు అలవాటు! దేశ సంప్రదాయల్ని చాటే ఈ కట్టూ బొట్టు మగువలకు నిండుదనాన్ని, హుందాతనాన్ని అందిస్తుంది. కొన్ని లక్షల కోట్లకు అధిపతి అయిన నీతా అంబానీ సైతం ఇందుకు మినహాయింపుకాదు. ఏ అకేషన్ అయినా, ఎక్కడి కెళ్లినా పట్టు, బనారసీ చీరల్లోనే దర్శనమిచ్చే ఈ మిసెస్ అంబానీ.. కొడుకు వివాహంలోనూ చీరకట్టుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అంతేనా.. ఈ వివాహం కోసం లక్షలు ఖర్చుపెట్టి ఇటీవలే 50కి పైగా బనారసీ చీరల్ని కూడా కొనుగోలు చేశారట నీతా. ఇలా ఎంత ఎదిగినా సంస్కృతీ సంప్రదాయాలకు విలువిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారు ఇదొక్క విషయంలోనే కాదు వ్యక్తిగతంగా కెరీర్ పరంగా తాను వేసే ప్రతి అడుగూ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అని చెప్పడం అతిశయోక్తి కాదు.

**ఫ్యాషన్ ట్రెండ్‌సెట్టర్...** వారణాసి బనారసీ చీరలకు పెట్టింది పేరు. అక్కడికి వెళ్లినప్పుడు నీతా చేనేత కళాకారుల్ని కలుసుకున్నారు. వాళ్ల చేతుల్లో రూపుదిద్దుకున్న దాదాపు 50 బనారసీ చీరల్ని కొనుగోలు చేశారట ఆమె. అక్కా బూటీ చీర అంటే, ఒక లక్షమోటిఫ్స్‌తో రూపొందించిన చీరలివి. బంగారు, వెండి జరీలతో తయారుచేసే వీటిని ఒకటి, రెండుసార్లు కాదు. మూడుసార్లు మగ్గంపై నేస్తారట! ఈ మెటిఫ్స్‌ని ఫ్లోరల్, జామెట్రిక్. ఇలా వివిధ ప్యాటర్న్‌లో తయారుచేస్తారట! ఒక్కో చీర తయారీకి సుమారు రెండు నెలల సమయం పడుతుందని అక్కడి కళాకారులు చెబుతారు. ఇక హజారా బూటీ చీరలంటే. వెయ్యి మెటిఫ్స్‌తో తయారుచేసినవి. బంగారు, వెండి జరీలతో విభిన్న డిజైన్లలో, చిన్న-పెద్ద ఆకృ తుల్లో ఈ చీరల్ని నేస్తారట! ఈ రెండు రకాల బనారసీ చీరలు వాటి డిజైన్‌ను బట్టి ధర ఒక్కటి రూ.1.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఉంటుందట! దేశ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ చీరలు.. ఇక్కడి కళకు నిదర్శనంగానూ నిలుస్తాయని చెప్పచ్చు.

**ఉన్నది ఒక్కటే జిందగీ!....** గతం ఎలా గడిచినా, భవిష్యత్తు ఎలా ఉన్నా.. ఈ క్షణం మనది. అందుకే ఈ క్షణాన్ని ఆస్వాదించా లనుకుంటానని పదే పదే చెబుతుంటారు నీతా. తన కెరీర్‌లో భాగంగా పనిని ఎంతగా మిస్తారో..కుటుంబంతో గడపడానికీ అంతే ఇష్టపడతారామె. కుటుంబంతో కలిసి గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవడానికి అస్సలు వెనకాడరు నీతా. ఇలాంటి సంతోషాన్ని నలుగురితో పంచుకున్నప్పుడే ఆ ఆనందం రెట్టింపవుతుందనే ఈ బిజినెస్ లేడీ. .

**అదీ ఆమె ఆత్మాభిమానం...** అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి.. అనేది నీతా చిన్నతనం నుంచి నమ్మిన సిద్ధాంతం. ఈ క్రమంలోనే పెళ్లికి ముందు నుంచే ఉద్యోగం చేస్తున్నారామె. టీచింగ్ నాకు ఇష్టమైన వృత్తి. ముకేశ్‌తో పెళ్లికి ముందే నేను సన్‌ఫ్లవర్ నర్సరీ స్కూల్లో టీచర్‌గా పనిచేశా. నెలకు రూ.800 జీతం అందుకున్నా. ఆ డబ్బంతా నా కష్టార్జితం! అంటూ నిండైన ఆత్మవిశ్వాసంతో చెప్పుతారు నీతా.. పెళ్లయ్యాకా ఉద్యోగాన్ని కొనసాగిస్తానని ముకేశ్ ముందు కండిషన్ కూడా పెట్టారట! దానికి ఆయన అంగీకరించడంతో పెళ్లయ్యాకా కొన్నేళ్లు టీచర్‌గా పనిచేశారట! ఇక ఆ తర్వాత దేశవ్యాప్తంగా రిలయన్స్ ఫౌండేషన్ స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుచేసి.. ఎంతో మంది చిన్నారులకు విద్యాదానం చేస్తున్నారామె. అంతేకాదు. తన ప్రవృత్తి అయిన భరతనాట్యాన్నీ కొనసాగిస్తూ.. ఇప్పటికీ ఆయా సందర్భాల్లో తన నృత్య కళను ప్రదర్శిస్తుంటారు నీతా. పెళ్లైనా, పిల్లలు పుట్టినా నచ్చిన కెరీర్‌లో కొనసాగే స్వతంత్రత మహిళల సొంత మంటూ తన జీవితంతో చెప్పకనే చెప్పారీ మిసెస్ అంబానీ.

**ఒంటి చేత్తో.. ఎన్నో పనులు ....** వర్క్-లైఫ్ బ్యాలన్స్.. చాలామంది మహిళలు ఇబ్బంది పడే అంశమిది! అయితే ఈ విషయంలోనూ నీతా అంబానీ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పచ్చు. ప్రస్తుతం తల్లిగా, అత్తగా, బామ్మగా ఇంటి బాధ్యతల్లో లీనమైన ఆమె. కెరీర్‌లోనూ దూసుకుపోతు న్నారు. రిలయన్స్ ఫౌండేషన్, ధీరూబాయి అంబానీ ఇంటర్నే షనల్ స్కూల్, ఎన్ఎంఏసిసి వంటి సంస్థలకు చైర్‌పర్సన్‌గా కొనసాగుతోన్న నీతా.. ముంబయి ఇండియన్స్ జట్టుకు ఐపిఎల్ ఫ్రాంఛైజీగానూ బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తున్నారు. విజయం సాధించడమంటే నిర్దేశించుకున్న లక్ష్యాల్ని చేరుకోవడమే కాదు.. ఈ చుట్టూ ఉండే వారిలో పాజిటివిటీని నింపడం కూడా! అంటూ తన మాటలతోనూ ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుంటారీ బిజినెస్ క్వీన్.

**పెద్దకోడలిగా, ఇల్లాలిగా..** కోడలంటే మెట్టినింటి గౌరవమర్యాదులు నిలబెట్టేలా ఉండాలి. కోడలిగానే మెట్టినింట్లో అడుగుపెట్టినా.. అత్తమామలతో ఓ కూతురిగా మెలగాలి. అలాంటిది పెద్ద కోడలంటే ఈ బాధ్యతలు మరింత ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి లక్షణాలనీనపుణికిపుచ్చుకున్న నీతా. తన అత్తమామలు ధీరూబాయి అంబానీ-కోకిలా బెన్‌ల చేత నూటికి నూరు మార్కులు వేయించుకున్నానంటున్నారు. పెళ్లైన కొత్తలో మా మామగారు రోజూ సాయంత్రం నాకు క్విజ్ పెట్టేవారు. ప్రపంచం నలుమూలల జరిగే అంశాలపై ప్రశ్నలు అడిగేవారు. ఆయన ప్రోత్సాహం వల్లే నేను ఇప్పుడీ స్థాయిలో ఉన్నా.. అంటూ మామగారు తనను ప్రోత్సహించిన తీరును ఓ సందర్భంలో గుర్తు చేసుకున్నారు నీతా. తమ పెళ్లై మూడు దశాబ్దాలు దాటినా ఆన్యోన్య దాంపత్య బంధానికి నిదర్శనంగా నిలుస్తుందీ అంబానీ జంట.

**కోడళ్లు కాదు.. కూతుళ్లు..** తన చిన్న కొడుకు ప్రి వెడ్డింగ్‌లో నీతా ఇచ్చిన స్పీచ్‌లో అంబానీ కుటుంబంలోకి రాధకకు స్వాగతం. ఆమె మా చిన్న కోడలేకాదు. అంబానీల కూతురుకూడా అటూ కాబోయే కోడలిపై తనకున్న ప్రేమ వ్యక్తం చేశారామె. తన పెద్ద కోడలు శ్లోకా మెహతానూ తన కూతురిలాగే భావిస్తుంటారు నీతా. ఇలా తన ఇంట్లోకి అడుగుపెట్టే కోడళ్లనూ.. కూతుళ్లగా ట్రీట్ చేస్తుంటారామె. తన కూతురు ఈషాతో సరిసమానంగా ప్రేమను పంచుతుంటారీ మిసెస్ అంబానీ. ఇలా ఒక ఫ్యామిలో ప్రేమతోనే ప్రతి ఒక్కరి మనసేఉ గెలుచుకోవచ్చంటూ తన ఫ్యామిలీ రిలేషన్ షిప్ సీక్రెట్‌ని ఓ సందర్భంలో బయటపెట్టారామె. ఇప్పటికీ ప్రతి వేడుకలోనూ ఈ నలుగురు లేడీ అంబానీలు (నీతా, ఈషా, శ్లోక, రాధిక) ఎలాంటి భేదాల్లేకుండా సందడి చేయడం విశేషం.

## యోగి వేమన యూనివర్సిటీ వీసీగా బెల్లంకొండ రాజశేఖర్

**వైవీయూ, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



యోగి వేమన యూనివర్సిటీ వీసీ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ నియమితులయ్యారు. ఉన్నత విద్యా శాఖ నుండి బుధవారం సాయంత్రంఆర్డర్స్ వచ్చాయి. బెల్లంకొండ రాజశేఖర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంబీఏలో సీనియర్ ఆచార్యులు ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు.

**చెలి చిట్కా**

వాము, మిరియాలు, ఉప్పు సమభాగాలు గా తీసుకొని చూర్ణంచేసి ప్రతి దినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును.

## వంకాయ పచ్చడి



చింతపండు, **ఆరేడు ఎండు మిరపకాయలు,** చెంచా ఆవాలు, రెండు చెంచాల మినపప్పులను వేయించాలి. వంకాయలను ఒపయ్యి మీద అటూ ఇటూ తిప్పుతూ కాలానచలి. చల్లారనిచ్చి.. పొట్టు తీసేసి, లోపలి గుజ్జును మెత్తగా మెదపాలి. అందులో కాస్త బెల్లం పొడి కలపాలి. మేయించిన ఆవాలు, మినప్పప్పు, ఎండు మిరప కాయలకు చింతపండు, ఉప్పు జోడించి నూరి.. వంకాయ గుజ్జులో కలపాలి. ఇది మిక్సీ పట్టువచ్చు. కానీ రోట్లో చేస్తేనే మరింత రుచి. తర్వాత పోపు దినుసులు, కరివేపాకు, ఇంటువలతో తాలింపు వేయాలి. అంతే ఘుమఘుమలాడే కమనమలి వంకాయ పచ్చడి సిద్ధం. రుచినీ, ఆరోగ్యాన్నీ అందించే ఈ పచ్చడి ఎప్పుడైనా చేసుకోవచ్చు. అయితే భోగి, రథ సప్తమి, ఏకాదశి, షష్ఠి వంటి తిథుల్లో కొందరు తరిగిన కూరగాయలు తినరు. అటువంటి సందర్భాల్లో చేసుకోవడానికి ఇది సులవైన వంటకం.

## వారికి ప్రేమను ఇవ్వండి..



ఇంట్లో కాస్త పెద్దవాళ్లు ఉంటే ఉండే వాతావరణమే వేరు. ఏదైనా మర్చిపోతామేమోనని పదే పదే గుర్తు చేస్తుంటారు. తోచిన సాయమేదో చేయాలనుకుంటారు. మనం పనిలో అడ్డుపడుతున్నారని అనుకుంటాం. కానీ.. మనతో మాట కలపడానికీ, ప్రేమను చూపడానికీ వాళ్లు చేసే ప్రయత్నమిది. కాబట్టి.. మనమేదో హడావుడిలో ఉంటాం. వీళ్లేమో ఈ సలహాలు ఇస్తుంటారు. ఈ లోపు ఇంకొకటేదో ఎక్కడ మర్చిపోతామో అని మన భయం. ఆ కోపంలో అరిచేస్తాం. వాళ్లేమో చిన్నబుచ్చుకుంటారు. పాపం వాళ్ల కోణంలో ఆలోచించండి. పనులు, మొబైల్ అంటూ మనకు బోలెడు వ్యాపకాలు. మరి వారికో? జ్ఞాపకాలు నెమరేసు కోవడమే ఈ వయసులో వారికి నచ్చిన పని. కాబట్టి, వాళ్లతో రోజూ కొద్దిసేపు మాట కలపండి. చెప్పేవన్నీ వినండి. సాయం చేయాలనుకుంటే చిన్నచిన్నవి అప్పజెప్పండి సంతోషంగా చేస్తారు. మీకూ బోలెడు విషయాలు తెలుస్తాయి.

✦ సమయానికి బోజనం. దుస్తులు.. ఇవికాదు వీళ్లు కోరుకునేది. ఓ చిరునవ్వు, ఆత్మీయ స్పర్శ మాట్లాడేప్పుడు వాళ్ల చేతుల్ని చేతులోకి తీసుకోవడం, ఆత్మీయ ఆలింగనం.. తెలియని భరోసానిస్తాయి. ఆసలే కాస్త వయసు పైబడ్డాక ముసలి వయసులో ఒంటరి భావన వచ్చేస్తుంది. ఇలా చేస్తూ ఉండండి. అంతకు మించిన ఆనందం కోరుకోరు.

✦. ఎన్నిసార్లు చెప్పినా మర్చిపోతారు. పదే పదే గుర్తు చేయడం మనికీ చిరాకే కానీ వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సర్వసాధారణం. చిన్నచిన్న ఆటలు వాళ్లతో కలిపి ఆడండి. నిర్ణీత వేళలు పెట్టి, అదే సమయానికి భోజనం,మందులు అందివ్వండి. వాళ్లకీఅలవాటు అవుతుంది. మతిమరపూ దరి చేరదు. చిన్న చిన్నవే కదూ.. పెద్ద సమయమూ తీసుకోదు. ప్రయత్నిద్దామా మరి.. ఈ కొద్దిప్రేమకే పసివాళ్లలా ఎంత సంబరపడతారో !

## ఉప్పు తగ్గించాలంటే ..

ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జిహ్వాకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా..



✱ జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలకు ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయోగించు కోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించు కోవచ్చు.

✱ కూరలు వండుకునేటప్పుడు చాలా మంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

**సాస్‌లు, నిల్వ పచ్చళ్లు..** మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

**పెరుగు, సలాడ్స్, పండ్లు..** వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్లమవుతాం.

✱ ఉప్పు ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గించుకోవాలి.

✱. చాలామందికి డైనింగ్ టేబుల్పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత

## అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు- మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్-స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జుట్టురాలిపోవడం.. ఇలా కొత్తగా తల్లైన వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయిలు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

◆ గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయిలు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/తగ్గుదాల వల్ల జుట్టు రాలడం అధికమవుతుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6-12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటున్నారు.

◆ ప్రసమం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతాయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడుతుంటాయి.

◆. ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించచ్చు.

◆ ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్లు ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం.. వంటి సమస్యలకు దారితీస్తాయి.

**.. ఈ చిట్కాలతో తిరిగి అందంగా...**



ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెడుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు నిపుణులు. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

◆ పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. అలాగే పసుపు నిమ్మరసం, కలబంద గుజ్జు, బంగాళాదుపం, కమలాఫలం తొక్కలపొడి.. వంటివి మీరువాడే ఫేస్‌ప్యాక్స్‌లో చేర్చుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.

◆ ఇక కంటి అలసటను, కళ్ల కింద నల్లటి వలయాలను దూరం చేసుకోవడానికి సమయం దొరికినప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలో పాపాయి పడుకున్నప్పుడే మీరూ నిద్రకు ఉపక్రమించేలా చూసుకోండి. అలాగే నిపుణుల సలహా మేరకు ఐ క్రీమ్‌ని కూడా వాడచ్చు.◆ క్రీమ్స్/ ఆయిల్స్‌తో పాటు చక్కటి పోషకాహారం, బ్రిస్క్, వాక్-యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు. ఈ మార్క్స్‌ని తొలగించడంలో కొంతవరకు సహాయపడచ్చని చెబుతున్నారు. ◆ ఇక ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్‌తో వారానికోసారి చర్మాన్ని మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కూడా ప్రసవానంతర సౌందర్యాన్ని తిరిగి పొందచ్చు. ఇలా చేయడం వల్ల పొలుసులుగా మారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. మొటిమలు-మచ్చలు.. వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి.

## శ్రీవాసవీకన్యకా పరమేశ్వరీదేవి

**వైశ్య రాజ్యమును ప్రజానురంజకంగా పరిపాలించే ధర్మమూర్తి కుసుమశ్రేష్ఠి,** కుసుమాంబ దంపతులకు పుత్రకామేష్ఠి యజ్ఞ ఫలితంగా జన్మించిన కవలలు వాసవీ, విరూపాక్షులు. మూడేండ్ల ప్రాయముగల బాలవాసవి ఒకనాడు అన్నము తినక మారాము చేయసాగింది. ఆమె తల్లి కుసుమాంబ తియ్య తియ్యని మాటలలో మంచి మంచి కథలు చెప్పి ఆమెతో తినిపించాలని ప్రయత్నము చేసింది. అయినా ఆ బాలిక నోరు తెరువక మొండికేసింది. వాసవిని నోరుతెరిపించే ఉద్దేశముతో కుసుమాంబ 'ఏయ్! నోరు తేయ్' అని గట్టిగా గద్దించింది. చిరునవ్వులను చిందిస్తూ వాసవి నోరు తెరిచింది. అందులో నబ్రహ్మాండమతా గోచరించింది కుసుమాంబకు. (యశోధ-శ్రీకృష్ణులు గుర్తుకొస్తారు మనకు ఇక్కడ) కుసుమాంబకు నోట మాట రాలేదు కొంసేపు చేతులు జోడించి నమస్కరించింది. చిన్నారి వాసవిని హృదయానికి హత్తుకొంది ఆనంద బాష్పాలను రాల్చింది. బాలవాసవికి ఐదేండ్ల వయసు వచ్చింది. అది శరన్నవరాత్రుల ఉత్సవ సమయము. వారి పూజాగదిలో దేవీ పీఠము అమర్చారు. కుసుమశ్రేష్ఠి లలితాదేవి స్వర్ణప్రతిమను తయారు చేయించి పెట్టాడు ఆ పీఠముపై ప్రతిష్ఠించటానికి. అన్ని ఏర్పాట్లను చేసి పూజా గదిలోకి అందరూ వచ్చారు. బాల వాసవి దేవీ పీఠముపై చిరునవ్వులొలికిస్తూ కూర్చొని ఉండటాన్ని చూసి ఆశ్చర్య చితులయ్యారు. అంతేకాదు వాసవీదేవి వివిధ సందర్భాలలో తన నిజరూపాన్ని, విశ్వరూపాన్ని చూపినట్టు పురాణము తెలియచేస్తుంది. ఇదంతా వాసవీదేవి మహత్యాన్ని గూర్చి ఇక ఆమె చేసిన బోధ చాలా ఉంది. ఆమె చేసిన పనులేమిటో పరికిద్దాం. సమస్త జీవుల యందున్న ఆత్మ ఒకటే మానవులు తమను తాము ప్రేమించి సేవించు కొననట్లు సర్వ జీవులను ప్రేమించి సేవించాలి.

**రాచమడుగు శ్రీనివాసులు**

**ఆధ్యాత్మికం**

## మీట తిప్పితే చాలు !

**బియ్యం, పప్పులు లాంటివి ఎంత జాగ్రత్తగా పదిలపరచినా పురుగు చేరుతుంది.** కొన్నిసార్లు బూజుపడుతుంది కూడా. అందుకు ముఖ్య కారణం. తడి చేత్తో కొలత డబ్బాను పట్టుకోవడం. చెయ్యి తుడుచుకున్నాం కదా అనుకుంటాం కానీ.. మిగిలి ఉన్న అతి కొద్ది చెమ్మ వల్ల కూడా పదార్థాలు పడైపోతాయి. మనకు అందుబాటులోకి వచ్చిన 'రొటేటింగ్ రైస్ డిస్పెన్సర్' అలాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో కింది భాగంలోని పెద్ద అరలో బియ్యం, పైనున్న చిన్న అరల్లో కందిపప్పు, మినప్పప్పు, రవ్వ లాంటివి నిలువచేయవచ్చు. మీట తిప్పితే చాలు. కావాలనుకున్నది పంపులోంచి నీళ్లలా వచ్చేస్తుంది. చుట్టూ తిరిగే వీలు ఉండటాన అవసరమైన అర ఎదురుగా వచ్చేట్లు తిప్పి, కావలసినంత పట్టుకుని మీట ఆపితే సరిపోతుంది. గాలి చొరబడక పోవడమే కాదు, వాటర్ ప్రైఫ్, డస్ట్ ప్రూఫ్ ఉండంతో పదార్థాలు తాజాగా ఉంటాయి. నాణ్యమైన ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో తయారయ్యింది కనుక ఆరోగ్య సమస్యలు రావు, పర్యావరణానికీ నష్టం లేదు.



## చిన్నారులకు పౌష్టికాహారమే సంపూర్ణ ఆరోగ్యం

**తంబళ్లపల్లె అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



అంగన్వాడి సెంటర్లలోని చిన్నారులకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని అంగన్వాడి సూపర్వైజర్ రమణమ్మ తెలిపారు. బుధవారం సుపోజిత్ భారత్సక్యం భారత్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార మాసోత్సవాలు మండలంలోని కోటకొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ రమణమ్మ మాట్లాడుతూ చేతులు శుభ్రంతో పాటు పరిసరాల శుభ్రత మరియు తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలలో కొలెస్ట్రామను ఎంజాయ్ ఉంటుంది కనుక పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి బిడ్డలకు ఆయుష్షుతో పాటు బలంగా పెరుగుతారని తెలిపారు. ప్రతిరోజు కూరగాయలు, ఆకుకూరలు తినడం వలన బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని వారానికి కనీసం రెండు రోజులైనా ఆకుకూరలు వాడాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోటకొండ శోభ, మండెంవారిపల్లె సునీత, కురవపల్లి పద్మ, కుక్క రాజు పల్లి సుకన్య, హరిజనవాడ గిరిజ మరియు హెల్పర్లు, తల్లులు పాల్గొన్నారు.

## జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



తన పాలనలో కల్తీ మద్యం లేదని, నాణ్యమైన మద్యాన్ని అందించామని, మెడికల్ కాలేజీల విషయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలనలో నాసిరకం మద్యం లేదని, ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా చేశానని తెలుపుతున్న మాజీ సిఎం జగన్ గత ప్రభుత్వంలో డిస్టిలర్రీలోనే కల్తీ మద్యం తయారీ జరిగి షాపులకు కాకుండా ఏకంగా నేతలకు సరఫరా జరిగి భారీగా ధనార్జన చేశారని విమర్శించారు. జగన్ జే బ్రాండ్ కల్తీ మద్యానికి ఎందరో అనారోగ్య పాలవడం, చాలా మంది మరణించారని గుర్తుచేశారు. మొలకల చెరువులో నకిలీ మద్యం తయారీ కేసులో నిందితులు గతంలో వైసీపీలో వుండి టిడిపిలోకి వచ్చిన వారేనని, వారి పాత్ర వుందని తెలియగానే తాము పార్టీ నుండి సస్పెండ్ చేసి విచారణ కు ఆదేశించడంతో పాటు సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, నాయకులు తలారి రమేష్ డీలర్ కాచన శ్రీనివాసరెడ్డి సిద్దయ్య పాల్గొన్నారు.

## వ్యక్తిగత విమర్శలు చేయడం తగదు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త**



తాను కొత్తపల్లె పంచాయతీ పరిధిలో అభివృద్ధిపై మరియు మైదుకూరు రోడ్డు సమస్యలపై ప్రశ్నిస్తే తనపై కొత్తపల్లె సర్పంచ్ శివచంద్రారెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని ఎంపిపి శేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపిడివొ కార్యాలయంలో ఆయప విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లె సర్పంచ్‌కి ఏ విషయములోను సంపూర్ణ అవగాహన లేదన్నారు. మైదుకూరురోడ్డులోకి రామేశ్వరం, సోములవారిపల్లె పంచాయితీ నుండి కూడా నీరు వచ్చి చేరుతుందన్నారని ఇది గతం నుండి జరిగే విషయమే కదా అని వివరించారు. మత్స్య కాలనీలో సామాన్య కార్యకర్త పైన అతని కుమారుని గెలుపు విషయాన్ని పదే పదే చెబుతున్న శివచంద్రారెడ్డి ఆ గెలుపు రాచమల్లు లేదా బంగారు రెడ్డి కుటుంబ సభ్యులపై కాదని, గెలిచింది వైఎస్ఆర్, జగన్‌మోహన్‌రెడ్డిల బొమ్మలతోనే అని గుర్తించాలన్నారు. శివచంద్రారెడ్డికి చిత్తశుద్ధి వుంటే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా వున్న ఆయనకు సంబంధించిన రూములను మార్కింగ్ వేసిన మేర తొలగించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. అదేవిధంగా మంచి వ్యక్తుల సలహా తీసుకుంటే మేలని సూచించారు.

## అనారోగ్యంతో టిడిపి సీనియర్ నాయకుడు మృతి

**పెద్దమండెం అక్టోబర్ 8 ప్రభాత వార్త**

మండలంలోని శ్రీ గొల్లపల్లి పంచాయతీ ధనరాజు గారి పల్లికి చెందిన ధనరాజ్ వెంకటరమణ(60 అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు ఈయనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి తెలుగుదేశం పార్టీ నాయకుడిగ క్రియాశీల రాజకీయాల్లో చక్రం తిప్పిన నాయకుడిగా పేరు పొందారు ఈయన అంత్యక్రియలు గురువారం మధ్యాహ్నం స్వగ్రామమైన ధనరాజుగారుపల్లెలో జరుగుతాయని తెలిపారు అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని టిడిపి మండల అధ్యక్షుడు జిట్టారన్న తెలిపారు.

## మేనేజర్ మనోహర్‌కు కమీషనర్‌గా పదోన్నతి

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మనోహర్

మదనపల్లె మున్సిపాలిటి మేనేజర్‌గా ఉంటున్న పిఆర్.మనోహర్‌కు కమీషనర్‌గా పదోన్నతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయనతో పాటు రాష్ట్రంలోని మరో ఐదుమందికి మున్సిపల్ కమీషనర్‌లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివి.నరసింహారెడ్డి, ఎం.దివ్యకుమారి, పి.పద్మజ, కెవి.మధుసూదన్‌రెడ్డి, జి.లవరాజులకు కమీషనర్‌లుగా ప్రభుత్వం పదోన్నతులుకల్పించింది. వీరు త్వరలో ప్రభుత్వం కేటాయించిన మున్సిపాలిటిల్లో కమీషనర్లగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇదివరకే పిఆర్.మనోహర్ బి.కొత్తకోట నగర పంచాయితీ కమీషనర్‌గా పనిచేశారు. అనంతరం మదనపల్లె మున్సిపల్ మేనేజర్‌గా ఉండగా కమీషనర్‌గా పదోన్నతి లభించింది.

## అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థి మరణం

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రంజిత్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ తెలిపారు. బుధవారం నిమ్మనపల్లె రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో రంజిత్‌కుమార్ మృతి చెందడం జరిగింది. ఈ ఘటనపై బివైఎస్ నాయకులు స్పందిస్తూ రోడ్డు మరమ్మత్తులకు గురికావడం, అధికారులు మరమ్మత్తుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిందన్నారు. రోడ్ల మరమ్మత్తుల కోసం బహుజన యువసేన ఆధ్వర్యంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకపోయిందన్నారు. అధికారులు తక్షణం స్పందించి మదనపల్లె-నిమ్మనపల్లె, మదనపల్లె-రామసముద్రం రోడ్లుకు మరమ్మత్తులు చేయాలన్నారు. రోడ్లుకు మరమ్మత్తులు చేయకపోతే బహుజన యువసేన ఆధ్వర్యంలోఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విద్యార్థి రంజిత్‌కుమార్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణం ఎక్సగ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బివైఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐదుగురు కోడిపందెంరాయుళ్ల అరెస్టు

**మదనపల్లె క్రైం అక్టోబర్ 8 ప్రభాతవార్త**

కోడిపందాలు, జూదం అరికట్టడానికి జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి చేపట్టిన డ్రోన్ తో తనిఖీలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా పెంచిన రామసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పూలగుంట్ల పల్లె సమీపంలోని అటవీ ప్రాంతంలో అక్రమంగా జరుగుతున్న కోడిపందాలను గుర్తించా మన్నారు.కోడిపంద్యం స్థావరం వద్దకు వెళ్లిన డ్రోన్‌ను చూడగానే, పందెంరాయుళ్లు ద్విచక్ర వాహనాలను అక్కడే వదిలేసి, కొండలు, గుట్టల గుండా పరుగులు తీస్తున్న వీరిలో ఐదు మందిని అదుపులోకి. తీసుకుని, సంఘటన స్థలం నుంచి ఆరు ద్విచక్ర వాహనాలు,ఒక పందెం కోడి స్వాధీనం చేసుకున్నామన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సురేష్‌కుమార్

**మదనపల్లె, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రి సురేష్‌కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎస్టీయూ భవన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటిలో 2019కరోనా సమయం నుండి విధులునిర్వహిస్తున్న డైలీ వేజెస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. వారికి పెండింగ్‌లోని మూడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. అవుట్‌సోర్సింగ్‌కార్మికుల్లో పదవీవిరమణ పొందిన కార్మిక కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. గత ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందని ఆ పట్టాలను వెంటనే ఇవ్వాలన్నారు. ఈపిఎఫ్, ఈఎస్ఐకి సంబంధించి కార్యాలయంలో కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ జనాభాకు తగ్గట్టుగా కార్మికులను పెంచాలన్నారు. కార్మికుల సమస్యలపై 10వ తేదీన మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నాగరాజు, యూనియన్ నాయకులు లోకేష్, శ్రీనివాసులు, ఎం.రమణ, వెంకటరమణ, రెడ్డమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## చెరువులను కుంటలను ఆక్రమిస్తున్న ప్రైవేట్ కంపెనీలు

**ఓబులవారిపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**



మండలంలో పలుచోట్ల చెరువులు కుంటలు. మరియు ప్రభుత్వం స్థలాలే లక్ష్యంగా కొన్ని ప్రైవేటు కంపెనీల యాజమాన్యం కుంటలను సైతం ఆక్రమించి అందులో ముగ్గురాయి వ్యాపారాలు కొనసాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు గోవిందమ్మ కుంట మంగంపేట పరిసర ప్రాంతాల్లో కొన్ని కంపెనీలు ప్రభుత్వ స్థలాలను చెరువులు కుంటలు ఆక్రమించి అందులో వెంచర్లు వేసి ఆ భూముల్లో వ్యాపారాలు చేసుకుంటూ లక్షలాది రూపాయలు లాభాల బాటలో గడిస్తున్నారని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆర్థిక విశ్లేషకులు విమర్శిస్తున్నారు అంతేకాకుండా పిజిఆర్ఎస్ ద్వారా ప్రతి సాధింపులు చేస్తూ అర్హులైన వారిపై అనవసరంగా సమస్యలను సృష్టిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు రెవెన్యూ అధికారులు పునరాలోచించి నిజమైన ప్రభుత్వ భూములు ఆక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అటు నాయకులు కోరుతున్నారు.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారులు మృతి

**ముద్దనూరు,అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



హాజీవలి



రామ్మోహన్

కడప తాడిపత్రి ప్రధాన జాతీయ రహదారిలో మంగళవారం అర్ధరాత్రి కొత్తపల్లె గ్రామ సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారుడు హాజీవల్లి సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు చిలమకూరు గ్రామానికి చెందిన హాజీవల్లి వయస్సు(32) సంవత్సరాలు చింతకొమ్మదిన్నె మండలం సుగాలి బిడికి గ్రామంలో నివాసం ఉంటున్న రామ్మోహన్, వయసు (36) సంవత్సరాలు ముద్దనూరు గ్రామం నుంచి చిలమకూరు వెళుతున్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. స్థానికులు108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది హుటాహుటిఘటన స్థలానికి చేరుకుని తీవ్ర గాయపడిన రామ్మోహన్‌ను వాహనంలో ప్రథమ చికిత్స అందిస్తూ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. ఘటనా స్థలానికి ముద్దనూరు పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## నా ప్రజల కోసం అగ్ని పునీతుడినై తిరిగి వస్తా

**తంబళ్లపల్లె అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



మొలకలచెరువులో జరిగిన కల్తీ మద్యం వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను ఎదుర్కొని నేను ఏ తప్పు చేయలేదని నిరూపించుకొని నన్ను నమ్మిన వాళ్ల కోసం అగ్ని పునీతుడనై ప్రజల్లోకి వస్తానని తంబళ్లపల్లె టిడిపి నాయకుడు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ధీమాగా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ఓ వీడియో సందేశాన్ని పత్రికలకు విడుదల చేశారు. కల్తీ మద్యం ఆరోపణలు నాపై రావడంతో క్రమశిక్షణకు మారుపేరైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నన్ను సస్పెండ్ చేశారని ఆయన ఆదేశాలే శిరోధార్యమని రాబోయే రోజుల్లో ఎక్సైజ్ శాఖ వారి నిష్పక్షపాత విచారణ జరిగి ఈ నకిలీ మద్యం కేసులో నాతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదని నిరూపించుకొని కడిగిన ముత్యంలా తిరిగి మా నాయకుడు చంద్రబాబు నాయుడుతో పాటు తంబళ్లపల్లె నియోజకవర్గం ప్రజల ముందుకు వచ్చి వారికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. నాపై వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని నమ్మి నా వెంట ఉంటూ నాకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్క కూటమి నాయకునికి ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## బస్సు కింద పడి యువకుడు మృతి

**మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త.**



గుంతల రోడ్డులో ద్విచక్ర వాహనంలో పయనించిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు బస్సు కిందపడి మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం మదనపల్లి మండలంలో చోటుచేసుకుంది. తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నిమ్మలపల్లి మండలం తవళం పంచాయతీ కుమ్మరపల్లెకు చెందిన చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డిరాణి దంపతుల కుమారుడు రంజిత్ కుమార్ (19) మదనపల్లి లో ఫోటో స్టూడియోలో పనులు నేర్చుకుంటున్నాడు. బుధవారం ఇంటి నుంచి ద్విచక్ర వాహనంలో మదనపల్లెకు వస్తుండగా మార్గమధ్యంలోని వశిష్ట స్కూల్ వద్ద ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును అధికమించే క్రమంలో గుంతల పడిన రోడ్లో ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. అదే సమయంలో ఆర్టీసీ బస్సు రంజిత్ కుమార్ పై నుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించి కేసు నమోదు చేసారు.

## కలికిరి పంచాయతీ కార్యాలయం తనిఖీ

**కలికిరి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**

కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం మదనపల్లి డివిజన్ డీఎల్‌పీవో నాగరాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీకి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం డీఎల్‌పీవో మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో ఇంటి పన్నులు సకాలంలో పంచాయతీ సిబ్బంది వసూలు చేసి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని కలికిరి పంచాయతీ ఈవో అశోక్‌ను డీఎల్‌పీవో ఆదేశించారు. అనంతరం పంచాయతీలో జరుగుతున్న స్వామిత్ర సర్వేని డీఎల్‌పీవో తనిఖీ చేసి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో అశోక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆపరేషన్ వికటించి మహిళ మృతి

**మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త.**



ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ మహిళ కాలుకి ఆపరేషన్ చేసిన కొంతసేపటికి మృతి చెందిన సంఘటన బుధవారం మదనపల్లెలో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పలమనేరు మండలం బైరెడ్డిపల్లి గ్రామం గాజిపేటకు చెందిన సిరివేలి గంగప్ప భార్య గంగులమ్మ (60) ఈనెల 1వ తేదీన మెట్లపై నుంచి దిగుతూ కిందపడి కాలు విరిగింది. దీంతో బాధితురాలిని కుటుంబ సభ్యులు మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యుడు మూడు రోజుల అనంతరం శస్త్ర చేయాలనికింద సూచించారు. ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని మోడరన్ హాస్పిటల్ లో మంగళవారం ఉదయం శస్త్ర చికిత్స చేశారు. ఐసీయులోని రికవరి బ్లాక్‌లో ఉన్న రోగి వద్దకు రాత్రి వరకూ ఎవరూ రాలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీంతో ఆమె నొప్పులతో అల్లాడిపోయిందని, ఆసుపత్రి సిబ్బందిని అడిగితే తమకు సంబంధం లేదని, ఆపరేషన్ చేసిన వైద్యులే చూసుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. ఆపరేషన్ చేసిన వైద్యుడి వద్దకు వెళితే ఏం కాదులే.. అంతా బాగుంది భయపడొద్దని చెప్పి పంపేశారన్నారు. అయితే రాత్రి పది గంటల తర్వాత ఆమె మృతి చెందిందన్నారు. దీంతో కుటుంబ సభ్యులు డాక్టర్ పై తిరగబడ్డారు. ఆసుపత్రి ఓటి అసిస్టెంట్ దురుసుగా ప్రవర్తించడంతో చేసేదిలేక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అర్ధరాత్రి కావడంతో పోలీసులు ఉదయాన్నే సమస్యను మాట్లాడతామని సర్ది చెప్పారు. బుధవారం బాధితులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి, ధర్నా చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమానం ఉంటే ఫిర్యాదు చేయండి కేసు నమోదు చేస్తామన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు, తమకు ఎలాంటి కేసులు వద్దంటూ ఇచ్చిన ఫిర్యాదును వెనక్కు తీసుకున్నారు. వైద్య ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ప్రైవేటు వైద్యుల నిర్లక్ష్యంపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## జిఎస్టిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 8ప్రభాతవార్త:**



పోరుమామిళ్ల పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్, చెన్ను రమణ, తోట వెంకటయ్య, ధర్వేష్, షరీఫ్, రవిలు బుధవారం పట్టణంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ వివరించారు. అన్ని రకాల వస్తువులపై 5 శాతం నుండి18 శాతం వరకు జిఎస్టి తగ్గించిన కారణంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించారు.

## సిండికేట్ సొసైటీ చైర్మన్ లకు అవగాహన సదస్సు

**మైదుకూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన పిఎసిఎస్ చైర్మన్ సదస్సుకు హాజరైన మైదుకూరు సిండికేట్ సొసైటీ చైర్మన్ పాశం మారుతి కుమార్,ఈ సదస్సులో రైతులకు అందించాల్సిన పథకాలు, బ్యాంకు నుండి ఇస్తున్న లోన్లు ఇతర సౌకర్యాలపై సొసైటీ మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు, దువ్వూరు, బ్రహ్మంగారిమఠం సొసైటీ చైర్మన్లు ఈ కార్యక్రమంలో హాజరైనట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ డిసిసి బ్యాంక్ మేనేజర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో చేనేత కార్మికుడి మృతి

**మదనపల్లెక్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త.**

అనుమానాస్పద స్థితిలో చేనేత కార్మికుడు మృతి చెందిన సంఘటన బుధవారం పట్టణంలో చోటుచేసుకుంది. మృతదేహం కుళ్ళిన స్థితిలో ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. మదనపల్లె వన్ టౌన్ పోలీసుల కథనం మేరకు కలకడ మండలం నడిమిచర్లకు చెందిన నడిపి రెడ్డప్ప కుమారుడు రెడ్డి (45) జీవనోపాధి కోసం 20 ఏళ్ల క్రితం మదనపల్లెకు వచ్చాడు. నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లే ఔట్ కూలి మగ్గాలు నేసుకుంటూ భార్య జయమ్మ, పిల్లల్ని పోషించుకునేవాడు. రెండు రోజుల క్రితం భార్య జయమ్మ, పిల్లలు దైవదర్శనార్థం తిరుమలకు వెళ్లారు. మృతుడు సుంకారపు రెడ్డి మొలల వ్యాధి తో బాధపడుతున్నాడు. తిరుమలకు వెళ్లిన అతని భార్య బుధవారం ఉదయం ఇంటి ముందుకు రాగానే దుర్వాసన వస్తుండడంతో, తలుపులు తెరవడానికి ప్రయత్నించింది. అయితే తలుపుకు లోపల గడియ పెట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు తలుపులు తెరచి చూడగా సుంకారపు రెడ్డి మృతి చెంది ఉన్నాడు. పంచనామా అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చరీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## బీసీ రెసిడెన్షియల్ స్కూలు సందర్శించిన సీఐ

**మైదుకూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త:**



మైదుకూరు మండలం లోని వనిపెంట గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే ఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ను మైదుకూరు అర్బన్ పీఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రమణా రెడ్డి, సందర్శించి స్కూల్ మైదానంలో విద్యార్థులందరిని సమావేశ పరచడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థినులకు ఇబ్బందులు సమస్యలు ఉన్న వాటిపై అధ్యాపకులతో మాట్లాడటం జరిగింది. అంతేకాకుండా మీకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు పోలీస్ వారికి, ప్రభుత్వ డయల్ నెంబర్లకు తెలియజేయాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి బ్యాంక్ చైర్మన్

**బద్వేల్ అర్బన్ అక్టోబర్ 08 ప్రభాతవార్త :**

బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం వేములూరు గ్రామంలో నివాసం ఉండే బత్తల శ్రీనివాసులు (30) అనే వ్యక్తి ఒంటిమిట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అవడంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, వివరాల్లోకి వెళితే... అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులుకు భార్యతోపాటు ఇరువురు సంతానం కలరు, శ్రీనివాసులు అనే వ్యక్తి సోమవ్నార ఒంటిమిట్ట లోని కోదండ రామస్వామి దేవాలయం వద్ద రోడ్డు దాటుతూ గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలైన శ్రీనివాసులు స్థానికులు రిమ్స్ హాస్పిటల్లో చేర్పించారు,రిమ్స్ హాస్పిటల్ లో రెండు రోజులు పాటు వైద్యులు శ్రీనివాసులు కు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించినప్పటికీ బుధవారం మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు,విషయం తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం వేములూరు గ్రామంలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాసులు భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అలాగే శ్రీనివాసులు మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి వారు తెలుసుకున్నారు, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, మృతుడు శ్రీనివాసులు మంచితనానికి మారుపేరుగా ఉంటూ పలువురులో మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా ఉన్న వారన్నారు, వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు,వారి కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని వారు తెలియజేశారు, వీరి వెంట కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



## వెటర్నరీ వైద్యులను సస్పెండ్ చేయాలని ధర్నా

**బద్వేల్ అర్బన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త**




మండలంలోని చెన్నకేశ పల్లె మరియు తిరువెంగళపురం వెటర్నరీ వైద్యులు గత నాలుగు నెలల నుండి ఉదయం పూట ఆసుపత్రికి వచ్చి మధ్యాహ్నానికి మూసివేసి వెళ్తున్నారని సిబ్బందిని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి మీసాల రవి, దళిత నాయకుడు నాగిపోగు నారాయణ లు డిమాండ్ చేశారు. బుధవారం చెన్నకేశం పల్లె వెటర్నరీ హాస్పిటల్ నందు డివైఎఫ్ఐ మరియు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డాక్టర్స్ గతంలో పనిచేసిన వెటర్నరీ హాస్పిటల్ కు సకాలంలో హాజరు కాకుండా ఉదయం మాత్రమే హాజరవుతున్నారనీ, మధ్యాహ్నం నుండి ఆసుపత్రి మూసి వేస్తారనీ ఉదయం రావడం హాజరు వేసుకోవడం వెళ్లిపోవడం జరుగుతున్నదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చని పోయినటువంటి మూగజీవాలకు వారి ద్వారా నష్టపరిహారం చెల్లించాలని అ లాగే డాక్టర్లతో పాటు వారి సిబ్బందిని కూడా సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆందోళన పోరాటాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి ఆదిల్ ,పట్టణ నాయకులు సురేష్ , ఖలీల్ భాష, రాజు, పృథ్వి, సింహాద్రి, కార్తీక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంగా మళ్లీ జగన్‌ను చేయాలి

**పీలేరు అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డే హరి

రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు మాట్లాడుతూ మనమంతా ఏకమై మన నాయకుడు జగన్మోహన్ రెడ్డిని తిరిగి సిఎంను చేయాలని సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం టిడిపి నాయకులు తయారు చేస్తూ బెల్టు షాపులకు బ్రాందీ షాపులకు తరలించి దొంగచాటుగా అమ్ముకుంటూ లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ మన మందరం ఏకమై జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చూడాలని కోరారు. వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి హరి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు సూపర్ సెక్స్ పథకాలు అని ఒక నినాదముతో ఎన్నికల ప్రచారంలో ఈ సూపర్ సెక్స్ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల దగ్గర ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత 16 నెలల తర్వాత తూతూ మంత్రంగా రెండు పథకాలు కొనసాగించి మిగిలిన పథకాలు గాలికి వదిలేసి పేద ప్రజలకు మొండి చేయి చూపించారు.ఇ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్లప్పన్న అంజన్నప్ప రవి కుమార్ దండు గోపి శివ ఎస్సి నియోజకవర్గ అధ్యక్షులు రాజన్న మరియు మదనపల్లి రమణ పీలేరు ఎస్సీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు కలకడ మండల అధ్యక్షులు కలికిరి మండల అధ్యక్షులు సహదేవయ్య పాల్గొన్నారు.

## దేశద్రోహం కేసు నమోదు చేయాలి

**పీలేరు అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



నిరసన తెలుపుతున్న దృశ్యం

భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో జరిగిన సంఘటన భారత న్యాయ వ్యవస్థలో చీకటి రోజు ఈ దాడి భారత రాజ్యాంగ ఆత్మపైనే దాడి అని ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తూ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి తుమ్మల ధరణ్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కళ్ళకు గంతలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ కుటుంబం బాబా సాహెబ్ "డాక్టర్" అంబేద్కర్‌తో కలసి నడిచిన కుటుంబం అని, అతనిపై దాడికి ప్రయత్నించిన లాయర్ రాకేష్ కిషోర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి ఉరిశిక్ష వేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పఠాన్ మోలా, తపాయి వెంకటేష్, పాలకుంట శ్రీనివాసులు, నగిరిమడుగు సుభాష్, నడిమికండ్రిగ సుధాకర్ బాబు, కామిని నరసింహులు, గండికోట వెంకటేష్,జెట్టి మల్లికార్జున,కె గటప్ప, దుబ్బా శ్రీకాంత్,కిల్లా విజయ్ కుమార్, వేలూరు గురునాథం, గుండ్లూరు రవీంద్ర,చరణ్, రెడ్డి కుమార్, అన్నవరం, వెంకటరమణ, రాము, హరీష్, ముష్టూరి విశ్వనాథం, వేలూరు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో రీ సర్వే వేగవంతం

**కలికిరి, అక్టోబరు 8, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో రీ సర్వే కార్యక్రమం వేగవంతంగా జరుగుతోంది. రీ సర్వే కార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోంది. బుధవారం 2వ రోజు సుమారు 250 ఎకరాలు భూమిని రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, సర్వేయర్లు రైతుల సమక్షంలో రైతుకు సంబంధించిన భూములను రీ సర్వే నిర్వహించడం జరిగింది. రీ సర్వేకి సంబంధించి డిప్యూటీ తహసీల్దార్, మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వో సురేష్‌కుమార్‌రెడ్డిలు రీ సర్వే ముందు రోజే రైతులకు నోటీసులు అందించి తమ భూములకు చెందిన రికార్డులు తెచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో రైతులు అధిక సంఖ్యలో తమ భూముల వద్దకు చేరుకొని వీఆర్వోలకు, సర్వేయర్లకు సహకరిస్తూ రీ సర్వే చేయించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, వీఆర్వోలు సురేష్‌కుమార్‌రెడ్డి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

